'జన దీపిక' కార్యాలయం ఎడిటర్ అజయ్‌చంద్ర సీరియస్‌గా ప చూసుకుంటున్నాడు. ఆవారం వచ్చిన ఉ రాలు, ప్రశంసలు ఒక ట్రే నిండా ప ఉన్నాయి.

ఇంతలో ఒక స్త్రీ గదిలోకి ప్రవేశించిం ఆమెకు సుమారు పాతికేళ్లుంటాయి. మని అందంగా ఉంది. ఖరీదైన బట్టలు ధరించిం బాబ్ చేసిన జుట్టు నుదటి మీదా, మెడమీం పడుతోంది.

ఆమె చాలా పరిచయం ఉన్నదానిలా నవ్వింది.

అజయ్‌చంద్ర కూడా ప్రతిగా చిరునవ్వు నవ్వాడు.

'చెప్పండి' అన్నాడు ఆమె కూర్చున్నాక

'నేను కొన్ని కథలు రాశాను' అన్నదామె

అతను తల ఊపాడు.

'మీ పత్రికలో వేసుకోవాలి' అన్నది ఆమె

"మీ పేరు"

"సునేత్రి"

తగిన పేరు అనుకున్నాడు అజయ్‌చం ద్ర. ఆమె కళ్లు చాలా చక్కగా ఉన్నాయి.

'తీసుకు వచ్చారా' అన్నాడు అజయ్‌చంద్ర

ఆమె తల ఊపి ఖరీదైన హాండ్‌బాగ్ లోంచి కాగితాల కట్టలు తీసింది. ఆమె తల కదిలిస్తుంటే చెవులకున్న వజ్రాల జూకాలు ధగధగలాడాయి.

ఆమె కథలు టేబుల్ మీద పెట్టింది.

'తిరుగు టపా పెట్టారా' అన్నాడు అజయ్ చంద్ర.

'లేదు. అచ్చు అవుతాయని నమ్మకం ఉంది' అన్నది సునేత్రి.

'ఓవర్ కాన్ఫిడెన్స్' అనుకున్నాడు అజ య్‌చంద్ర.

'మీ కథలు మీకు నచ్చి ఉండవచ్చు కానీ మాకూ నచ్చాలి కదా. మీరు తిరుగు టపా పెట్టి ఉంచాల్సింది' అన్నాడు.



ఆమె కళ్లెత్తి చూసింది.

'నిజమే' అన్నది.

అజయ్‌చంద్ర ప్రశ్నార్థకంగా చూస్తు న్నాడు.

'ఒకపని చేస్తే' అన్నదామె.

'చెప్పండి'.

'పోనీ నేనే వస్తాను పర్సనల్‌గా మళ్లీ. ఒకవేళ మీకు కథలు నచ్చకపోతే తిరిగి ఇచ్చెయ్యండి'.

పోనీ ఇది పర్వాలేదు అనుకున్నాడు అజయ్.

'ఎప్పుడు రమ్మంటారు' అన్నది ఆమె.

అజయ్‌చంద్ర ఆలోచించాడు. పత్రికకు వచ్చిన కథలు చదివి సెలెక్ట్ చేసేందుకు కొందరు ఉన్నారు. వాళ్లు చదివి ఓ.కే. చేశా క సబ్ ఎడిటర్స్ చదివి వాళ్లకూ నచ్చితే అప్పుడు రచన ప్రచురణకి నోచుకుంటుంది. ఒక్కొక్కసారి అవసరమనుకుంటే అజయ్ కూడా చదువుతాడు. ఈ ప్రొసీజర్ అంతా పూర్తయేసరికి నెలా, రెండు నెలలు పడుతుంది.

అదే చెప్పాడు ఆమెకు.

ఆమె మొహంలో అయిష్టత కనబడింది.

'అంటే రెండు మూడు నెలల తర్వాత ఏ సంగతి చెపుతారు. మరి అవి పబ్లిష్ కావటా నికి ఇంకా ఎన్నాళ్లు' అన్నది.

'అదింకో మూడు నెలలు అనుకోండి. మా దగ్గర ఉన్న కథల్లో షార్ట్ టర్న్ వచ్చిన ప్పుడు వేస్తాం' అన్నాడు అజయ్.

ఆమె చేదు తిన్నట్లు మొహం పెట్టింది.

'నో, నేను మీకంత టైమ్ ఇవ్వలేను. నా కథలను ఎంత తొందరగా అచ్చులో చూసు కొంటానా అని ఉంది' అన్నది.

'అయితే మీరు ఇంకో పత్రికను చూసు కోవటం మంచిది. మా దగ్గర ప్రతిదీ పద్ధతి ప్రకారమే జరుగుతుంది' స్థిరంగా చెప్పాడు అజయ్‌చంద్ర.

ఆమె పెదవి కొరుక్కుంది.

# మునిపల్లె లక్ష్మీరమణికుమారి

'మీది అత్యధిక సర్క్యులేషన్ ఉన్న పత్రిక. చాలామంది చదువుతారు. నాకథ మీ పత్రికలోనే రావాలని అనుకుంటున్నాను. అదీ ఒక నెలలోపే కావాలి. ఏమంటారు' అన్నది.

'కుదరదు' అన్నారు అజయ్‌చంద్ర.

అతనికి చిరాకు అనిపించింది. ఇంతే ఈ మనుషులు. ఇలాటి వాళ్లు ప్రతిదీ నిమిషాల మీద జరిగి పోవాలని కోరుకుంటారు. శాంతంగా, సహనంగా ఉండటం వీళ్లకు చేతకాదు అనుకున్నాడు.

ఆమె అతన్నే చూస్తోంది.

అజయ్‌చంద్ర ఈ పత్రిక స్థాపించి మూడేళ్లే అవుతుంది. ఈ స్వల్ప కాలంలోనే, పత్రిక పాఠకుల హృదయాలలో మంచిస్థానం ఏర్పరచుకొంది. దానికి వెనక అతని కృషి పట్టుదలా ఉన్నాయి. ఏ ఒత్తిడికీ లొంగకుండా, సాహితీ విలువలకు ప్రాధాన్యం ఇస్తూ పత్రికను ఉన్నత ప్రమాణాలతో నిలబెట్టుకుంటూ వస్తున్నాడు. నిజాయితీ, నిష్కల్మషత్వం అతని మొహంలో ప్రతిబింబిస్తున్నాయి.

'సరే మీ ఇష్టం' అన్నదామె నవ్వుతూ.

నవ్వుతుంటే ఆమె మొహం అదోమాదిరి కాంతిలో నిండిపోయింది.

ఆమె బాగ్ తెరిచి చిన్న పాకెట్ అతనికి ఇచ్చింది.

'ఏమిటో' అజయ్‌చంద్ర మొహం చిట్లించాడు.

'చిన్న ప్రెజంటేషన్, ప్లీజ్ నా గుర్తుగా ఉంచుకోండి' అన్నది సునేత్ర

'చూడండి ప్రస్తుతానికి నేను ఎడిటర్ స్థానంలోనూ, మీరు రచయిత స్థానంలోను ఉన్నాం. నేను మీ దగ్గర కానుకలు పుచ్చుకుంటే మీకు ఋణపడి ఉండాలి, ఫలితంగా మీ కథ బాగున్నా, లేకపోయినా వేసుకోవలసి వస్తుంది. మీ అభిమానానికి కృతజ్ఞతలు. ఇది మాత్రం వద్దు' అన్నారు అజయ్‌చంద్ర ఖండితంగా.

ఆమె కళ్లల్లో కోపం కనిపించింది. అతని కళ్లల్లోకి ఒకసారి తీక్షణంగా చూసి బయటకు నడిచింది. అజయ్‌చంద్ర ఏదో చెప్పబోయినా వినిపించుకోలేదు. చరచరా మేడమెట్లు దిగిన శబ్దం వినిపించింది. అజయ్‌చంద్ర లేచి కిటికీలోంచి కిందికి చూశాడు. ఆమె కారులో ఎక్కి వెళ్లిపోవటం కనిపించింది.

# సునేత్రి

ఎవరో బాగా డబ్బున్న మనిషి లాగుంది.'

ర్తో ఏదైనా చేయగలననే ఉద్దేశ్యం ఉన్న
ి. ఈ రోజుల్లో ప్రతివాళ్లకీ రచయితలై
లని గొప్పయిదిగా ఉంది. తన పని మీద
నప్పుడు కూడా ఆమె ప్రవర్తన ఎంత
ంకారంగా ఉంది. చదివేందుకు టైమ్ ఇవ్వ
ట, కూర్చోబెట్టి అక్కడే చెప్పేయాలి
ు అనుకున్నాడు.

ఆమె తిరిగి వస్తే ఇచ్చేయాలని ఆ పాకెట్ భద్రంగా దాచాడు. ఆ కథలు చదవమని
ు సెలక్షన్ చేసే సుందర్రావుకి పంపాడు.
ర్వాత ఆ సంగతి మర్చిపోయాడు.

ఒక నెల గడిచింది.

ఆ రోజు కొన్ని కథలు తీసుకుని వచ్చాడు
ర్రావు.

'అన్ని కథల్లోకి ఇవి ఆణిముత్యాలనుకోం
ఎంత బావున్నాయో' అన్నాడు రెండు
ు టేబుల్ మీద పెట్టి.

అజయ్‌చంద్ర తీసి చూశాడు. రెండూ
త రాసినవే. అవి చూడగానే ఆమె జ్ఞాపకం
ంది.

సుందర్రావు వెళ్లిపోయాక ఆ కథలు చది

సునేత్ర అంత బాగా రాయగలదని అతను
లేదు.. జీవితం అంటే ఏమిటో చాలా
గా రాసింది. ఎవరి చేతనన్నా రాయించి
ందా అనుకున్నాడు.

ఏదైతేనేం.. ఆమె కోరిక నెరవేరి కథలు
అవుతున్నాయన్న మాట.

ఆ సంగతి ఆమెకి తెలియబరచమని
ంట్‌కి పురమాయించాడు.

ర్నాడు పొద్దున్న పేపర్ చదువుతుంటే
ంజలి' అన్న హెడ్డింగ్ కింద సునేత్రి
కనిపించింది.

అతనికి షాక్ తగిలినట్లయింది.

నిజమా కాదా అని మళ్లీ చూశాడు.

శ్రీ అర్జునరావు గారి భార్య సునేత్రి కాన్స
మరణించారు. అంత్యక్రియలు ఇవాళ
హ్నాం మూడు గంటలకు' అని ఉంది.

కాన్సర్... అంటే ఆమెకు తన మరణం
దే తెలుసునన్న మాట.

మీకు నేను ఎక్కువ టైమ్ ఇవ్వలేను'
మాటలు అతని చెవుల్లో ప్రతిధ్వనిం

ా ఆ మాటలకర్థం.

తన తొందరపాటు వల్ల ఆమెను అపం
ా అర్థం చేసుకున్నాడు. జీవితపు చర
కంలో నిలబడి, జీవితాన్ని బాగా అర్థం
న్న మనిషిని, జీవితం అంటే ఏమిటో
ని విలాసవంతురాలిగా అంచనా వేశాడు.

అతని చేతులు అప్రయత్నంగా ఆమె
గా ఇచ్చిన పాకెట్ మీద పడ్డాయి.
రిచి చూశాడు. మంచి నగిషీతో మెర
వెండి పెన్ను.

ఆమె తిరిగి వస్తే ఇచ్చేయాలనుకున్నాడు
కానీ ఆమె తిరిగి రాని దూర తీరాలకు
యింది..

సారీ సునేత్రి. నువ్వు అసలు సంగతి
దీ చెప్పి ఉండాల్సింది' అనుకున్నాడు

ఆమె కథలు అచ్చువేసి, ఆమె ఇచ్చిన
టేషన్ ఉంచుకోవటమే తను ఆమెకు
ించగల శ్రద్ధాంజలి.

అతని కళ్లల్లోంచి రెండు కన్నీటి బొట్లు
ఆ కానుకపై పడ్డాయి.